HHR17-1-4-TE

# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంథము - కార్యక్రమం 4

**అనౌన్సర్a:** క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంథంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హర్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంథంలోని సందేశాన్ని అర్థం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

మన అతిధులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న ప్రొఫెసర్. నలబైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు.

డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చీలో సీనియరు పాస్టరుగా ఉన్నారు.

డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సేమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్. ఈ కార్యక్రమం చూస్తున్నందుకు వందనములు. యేసు క్రీస్తు సంఘంతో పలికిన చివరి పలుకులనే అద్భుతమైన అంశాన్ని చర్చిస్తున్నాము. అవెక్కడున్నాయి?బైబిలులోని చివరిపుస్తకమైన ప్రకటనలో వీటిని చూడగలం. ఈ సుప్రసిద్ధ పండితుడు, దేవుడు భవిష్యత్తులో జరుగుతాయని చెప్పిన సంగతుల్ని మీకు అధ్యాయం తరవాత అధ్యాయంగా వాటిని గురించి లోతుగా వివరించబోతున్నాడు. సరేనా? ఎడ్, కొందరు ప్రేక్షకులు మొదటి మూడు కార్యక్రమాలను మేము చూడనే లేదని చెబుతున్నారు. మళ్ళీ చెప్పాలి. కనుక ఆ సంగతిని మళ్ళీ క్లుప్తంగా చెప్పమని వారు అడుగుతున్నారు.

**డా. ఎడ్ హిండ్సన్:** సరే, ప్రకటన గంధం ఒక ఉపోద్ఘాతం తోటి ప్రారంభమవుతున్నది. పునరుత్తనుడైన యేసు, పత్మాసు దీవిలో యోహానుకు ప్రత్యక్షమై ప్రకటన గంధాన్ని రాయమని చెప్పాడు. తర్వాత 2, 3 సంగతుల్ని చెబుతున్నాడు. మొదటి శతాబ్దపు ఏడు సంఘాలకు వ్రాయబడిన ఏడు లేఖలు. ఐతే ఆ లేఖలలో చెప్పబడిన సూత్రాలు అన్ని కాలాలలో అన్ని సంఘాలకు వర్తిస్తాయి.

తర్వాత 4,5 అధ్యాయాలలో ఒక పెద్ద సమస్యను చూస్తున్నాము యోహాను పరలోకంలో ఉన్న దేవుని వద్దకు చేరుకొని, ప్రభువును చూశాడు. ఐతే గ్రంధాన్ని తీసుకుని, ముద్రలను విప్పి తీర్పులను ప్రకటించి, దేవుని రాజ్యాన్ని లోకానికి తీసుకు రాగలిగిన ప్రభువు వద్దకు ప్రజలెలా చేరుకుంటారో యోహానుకు ఏ మాత్రం అర్థం కాలేదు. తర్వాత అతడు బహుగా ఏడుస్తూ యేసు క్రీస్తును చూచాడు. దేవుని గొర్రెపిల్ల, దేవునితో సమానంగా సంహాసనంపై నున్నాడు. యేసు ప్రభువు ఈ సమస్యకు జవాబు ఆయన గ్రంధాన్ని తీసుకుని ముద్రల్ని విప్పుతున్నాడు.

తర్వాత ఆరవ అధ్యాయంలో యేసు క్రీస్తు ఆ ముద్రలను విప్పడాన్ని గురించి, ఈ భూమి పైన దేవుని గొర్రెపిల్ల యొక్క ఉగ్రత కుమ్మరింపబడిన, ప్రజలకు కలుగబోయే అనేక శ్రమలను గురించి చర్చించాము. ఈ అధ్యాయాలు దేవుని ఉగ్రతను నొక్కి చెబుతూ ముగిసాయి. ఐతే, వెంటనే ఏడవ అధ్యాయం దేవుని కృపను గురించి నొక్కి చెబుతున్నది. ఈ మహా శ్రమలకాలంలో ఒక లక్ష నలువది నాలుగు వేల మంది రక్షించబడతారు. తర్వాత ప్రతి దేశంలో, వంశంలో నుండి అన్యులు అనేకులు రక్షించబడతారు.

**ఆంకర్ బర్గ్:** మంచిది. ప్రసంగాన్ని మార్క్ కు ఇవ్వక ముందు ఆ ముద్రలను గురించి ప్రేక్షకులకు క్లుప్తంగా చెప్పండి.

**హిండ్సన్:** సరే. మొదటి ముద్రను విప్పిన తర్వాత వరుసగా నాలుగు ముద్రలతో నలుగురు గుఱ్ఱపు రౌతులను మనం చూడగలం. తెల్లని గుఱ్ఱం మీది రౌతు క్రీస్తు విరోదికి ప్రతీకగా, జయించుటకు బయలుదేరాడు. యెర్రని గుఱ్ఱం, రెండవది. యుద్ధం భూలోకంలో శాంతి లేకుండా యుద్ధాలు మొదలౌతాయి. తర్వాత నల్లని గుఱ్ఱం. మూడవ ముద్ర. క్షామం. దాని తర్వాత నాలుగవ ముద్ర. పాండుర వర్ణపు గుఱ్ఱం మృత్యువును సూచిస్తుంది. అనగా క్రీస్తు విరోధి త్వరగా రానున్నాడు. దానితోటి యుద్ధం, క్షామం, మరణాలు వస్తాయి. తర్వాత ఆరవ ముద్ర, శ్రమల కాలంలో క్రీస్తు కొరకు ప్రాణాలు అర్పించిన హతసాక్షుల్ని గురించి చెబుతున్నది. ఆరవ ముద్రలోని పెద్ద భూకంపంతో, భూమి అదిరిపోయి, ప్రజలు కొండ గుహలలో, బండ సందులలో దాక్కున్నారు. తమను దాచిపెట్టమని బండలను అడుగుతున్నారు గాని దేవుని అడుగరు. వారు పశ్చాత్తాపపడరు, వారు పశ్చాత్తాపపడరు. అని ప్రకటన గ్రంధంలో పలుమార్లు వ్రాయబడి ఉండటం విచారకరం. మరణానికైనా సిద్ధమేగాని దేవుని వైపు తిరగరు. కనుక, శ్రమల కాలంలో ఎవరైనా ప్రభువు వద్దకు వచ్చే అవకాశమున్నదా అనేదే ఇక్కడ ప్రశ్న.

**ఆంకర్ బర్గ్:** ఔను, దేవుడు ఏర్పరచుకినిన లక్షా నలువది నాలుగు వేల మందిని గురించి చర్చిద్దాం. ఐతే, గతంలో, ఒక ప్రొఫసర్ నాతో ఒక రోజంతా కూర్చుని, ఎనిమిది గంటలు కూర్చుని, బైబిల్లో మరొక భాగంలో ఉన్న ఈ ముద్రలను నాకు చూపించాడు. మీకు సంగతి తెలుసు. దానిని గురించి వివరించండి.

**డా. మార్క్ హిట్చ్ కాక్:** సరే, యేసు క్రీస్తు సిలువ వేయబడడానికి రెండు రోజుల ముందు ఒలీవల కొండ మీద చేసిన ప్రసంగం మత్తయి 24 లో ఉన్నది. యేసు క్రీస్తు అంత్యదినాలను గురించి ప్రవచన రీతిగా బోధించాడు. "నీ రాకడకు, ఈ యుగాసమాప్తికి సూచన లేవి?" అని శిష్యులు ఆయనను అడిగిరు. "అనేకులు నా పెరట వచ్చి నేనే క్రీస్తునని మోసగిస్తారని యేసు జవాబిచ్చాడు". తెల్లని గుఱ్ఱం పైన రౌతు ఇతడే. ఆకాలంలో కరువువస్తుంది. నల్లని గుఱ్ఱం మీది రౌతు. ఇలాంటి ఉదాహరణలు కనుక యేసు ప్రకటన గ్రంథంలోని సంగతుల్ని ముందే మత్తయి 24 అధ్యాయంలో సంగ్రహ పరిచి కొండపైన శిష్యులకు బోధిస్తున్నాడు. కనుక ప్రకటన ఆరవ ఆదాయాన్ని గురించి మనం చెప్పిన వివరణ సరిగ్గా ఉన్నదో లేదో తెలుసుకోడానికి మత్తయి 24 అధ్యాయంలో యేసు చెప్పిన మాటల్ని గమనిస్తే సరిపోతుంది.

**ఆంకర్ బర్గ్:** ఔను. సరిగ్గా సరిపోయింది. ఇది నిజంగా అద్భుతం, రోన్, దీన్ని వివరంగా గమనిద్దాం ప్రపంచమంతా గందరగోళంగా ఉన్నది. మార్క్ ఇప్పటి వరకు ఎంత మంది మరణించారు?

**హిట్చ్ కాక్:** భూమిపైన నాలుగో భాగం దీనివలన మరణించారు.

**ఆంకర్ బర్గ్:** సరే కనుక ప్రజలు అధికంగా చనిపోతున్నారు. కరువు, కాటకాలు, ఇక్కడ ఏలికలు ప్రజలను ఎంతో హింసిస్తున్నారు. ఔనా? ఐనను, దీని మధ్య క్రుపగల దేవుడు సువార్త ప్రకటనకు లక్ష నలువది నాలుగు వేలమందిని ఎంచుకున్నాడు. దీన్ని గురించి ఆయన వివరించాడు. ఈ ప్రజలెవారు? వారికి దేవుడిచ్చిన శక్తిని గురించి చెప్పండి.

**డా. రోస్ రోడేస్:** ఊ. ఇది ఆసక్తికరం. ఎందుకంటే మానవ చరిత్రలో ఇది గాడాంధకారకాలం. ఐనా దేవుడు తన వెలుగును ప్రకాశింప చేశాడు. దేవుని ఉగ్రత మనుష్యులపైకి వస్తున్నప్పటికీ కృప చూపిస్తున్నాడు. ఎందుకు? ఎవ్వరూ నశించడం ఆయనకు ఇష్టం లేదు. ఐతే, దేవుని వ్యతిరేకించాలనుకున్నంత వరకు దైవోగ్రతకు గురౌతునే ఉంటావు. ఇక్కడ జరుగుతున్నది అదే. లక్షనలబై నాలుగువేల మంది ఎవరని రెండు అభిప్రాయాలు. ఒకటి సంఘమన్నది. ఐతే, వీరందరు యూదులని పిలువబడ్డారు. ఒక్కొక్క గోత్రంలో 12 వేలమంది. బైబిలులో సంఘం, సంఘమే, ఇశ్రాయేలనగా ఇశ్రాయేలే.

**ఆంకర్ బర్గ్:** ఔను. అన్ని గోత్రాల పేర్లు వ్రాశారు.

**రోడేస్:** ఔను. అన్ని గోత్రాల పేర్లు. ఆయా గోత్రాల పేర్లు, వారి సంఖ్యలను రాశారు. బైబిలులో మరెక్కడా ఆయా గోత్రాల పేర్లు వారి సంఖ్యలు కనబడవు. అనగా, ఇశ్రాయేలు గోత్రాలు తప్ప మిగతావి. కనుక, ఇవి అక్షరాలా, ఇశ్రాయేలు గోత్రాలని అనుకుంటున్నాను. అపోస్తలుల కార్యముల గ్రంధంలో కూడా, ఇశ్రాయేలును, సంఘాన్ని వేరు వేరుగా చూపించారు ఇశ్రాయేలు 20 సార్లు, సంఘం 19 సార్లు దీనిలో ప్రస్తావించబడింది. అపోస్తలుడు పౌలు కూడా, తన పుస్తకాల్లో ఈ రెండిటినీ వేరు వేరుగా చూపిస్తూ రాశాడు. ఇక్కడొక సంగతి, దీనిలోని నేపధ్య మేమంటే, యూదా రాజ్యం ఇశ్రాయేలును దేవుడు అన్యులకు వెలుగుగా నిర్ణయించాడు.

**ఆంకర్ బర్గ్:** సమస్త లోకానికి, లోకంలోని అన్ని దేశాలకు.

**రోడేస్:** సమస్త లోకానికి, శుభవార్తను భూగ్రహంపైన అన్ని దేశాలకు తీసుకువెళ్లాలని ఆశించాడు. ఐతే ఈ పనిచేయలేకపోయారు యేసే మెసయ్య అని కూడా వారు గుర్తించలేక పోయారు. దీన్ని సంగ్రహపరిస్తే ఈ లక్షా నలువది నాలుగువేల మంది ఇశ్రాయేలీయుల కివ్వబడిన పనిని పూర్తి చేస్తారని అనుకుంటాను. లక్షా నలువది నాలుగు వేలమంది సువార్తికులు ప్రపంచమంతా తిరుగుతూ యేసు క్రీస్తు సువార్తను ప్రకటిస్తారు.

దీనివలన లెక్కకు మించిన ప్రజలు మారుమనస్సు పొందుతారనుకుంటాను. తర్వాత లెక్కకు మించిన సమూహాన్ని గురించి చర్చించబోతున్నాం. ఐతే ఈ లెక్కకు మించిన సమూహం, లక్ష నలభై నాలుగువేల మంది వలన మాత్రమే కాక, ఇద్దరు సాక్షుల వలన కూడా క్రీస్తును అంగీకరిస్తారు.

**ఆంకర్ బర్గ్:** మార్క్, దేవుడు వీరికి ఏ విధంగా కనిపించి వీరికి ఏయే పనుల్ని పురమాయించాడో చెప్పండి?

**హిట్చ్ కాక్:** చాలా మంచి ప్రశ్న అడిగారు. ఈ సమయంలో సంఘం పైకెత్తబడిందనే సంగతి గుర్తించుకోవాలి. వారు పరలోకానికి ఎత్త బడ్డారు. కనుక ఈ లోకంలో వదిలిపేయబడిన వీరు ఇప్పుడు యేసు క్రీస్తు నంగీకరించారు. వారు ఎలా విశ్వాసంలోకి వచ్చారో మనకు తెలియదు. వారు ఈ లోకంలో వదిలి వేయబడిన వాటిని చూసి, చదివి తెలుసుకున్నారేమో. లేదా తార్సువాడిన సౌలుకు కలిగినట్లుగా ఈ లక్షా నలభై నాలుగు వేలమందికి కూడా, అద్భుత దర్శనాలు కలిగినందు వలన వారందరూ యేసు క్రీస్తు వద్దకు వచ్చారేమో. ఐతే దేవుడు ఈ పన్నెండు గోత్రములలో ఒక్కొక గోత్రము నుండి 1200 మందిని సాక్షులనుగా ఎంపిక చేసుకున్నాడు. ప్రభువు ఈ లక్షా నలభై నాలుగువేల మందిని నిత్య కాలం కాపాడుతూనే ఉన్నాడు. 14 వ అధ్యాయంలో కూడా ఈ లక్షా నలభై బాలుగు వేలమంది ఇంకా అక్కడే ఉన్నారు. వీరు 1, 43, 999 మంది కాదు. ఐతే, దేవుడు ఈ కాలంలో వారిని కాపాడతానని చేసిన వాగ్దానాన్ని నిలుపుకున్నాడు.

**ఆంకర్ బర్గ్:** మంచిది. ఇప్పుడు మనం చిన్న విరామం తీసుకో బోతున్నాం తిరిగి వచ్చిన తర్వాత, ఏడవ ముద్రను విప్పినప్పుడు ఏడు బూరలను పట్టుకున్న ఏడుగురు దూతల ద్వారా మరింత తీవ్రమైన తీర్పులు జరగడాన్ని చూస్తాం. చూస్తూనే ఉండండి. త్వరగా వచ్చేస్తాం.

*****.

**ఆంకర్ బర్గ్:** మంచిది. మళ్ళీ వచ్చాం. మనం ప్రకటన గ్రంధం గురించి భవిష్యత్తులో జరిగే సంగతుల్ని దేవుడు చూపించిన విహాయాన్ని గురించి చర్చించుకుంటున్నాము. డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడేస్ లతో చర్చిస్తున్నాం. ఎడ్, 8 వ అధ్యాయంలో బూరల తీర్పులలోకి వెళ్లబోతుండగా మొత్తం అంశాన్ని సంగ్రహంగా చెప్పండి.

**హిండ్సన్:** ప్రకటన గ్రంధంలో ఏడు తీర్పులు మూడు దారావాహికలుగా ఉన్నాయి. ఏడు ముద్రలు, ఏడు బూరలు, ఆ తర్వాత ఏడు పాత్రలు. ఏడవ ముద్ర విప్పబడినప్పుడు ఏడు బూరల తీర్పుల శబ్దాలను వినగలము. ఆ వివరణలో దేవదూతల తీర్పులలా, దేవదూతలు ఒకరి తర్వాత ఒకరు వస్తూ బూరాల్ని ఊది నాశనాన్ని కలుగచేయడాన్ని చూస్తాం. ఈ ఏడు బూరల తీర్పులు 8-11 అధ్యాయాలలో వ్రాయబడి ఉండడాన్ని గమనించగలము, తర్వాతి విరామంలో దేవుడు మనకు నిరీక్షణ నందిస్తున్నాడు. దీన్లోని ఒక్కొక్క తీర్పు చెట్లను, సముద్రాన్ని, నదులను గాలిని తాకి నాశనం చేస్తున్నది. మిడతలు నాశనం కలిగిస్తున్నాయి. తూర్పు దిశ నుండి వస్తున్న సైన్యానికి యూఫ్రటీసు నది దారి నిస్తుంది ఆ తర్వాత దేవుని చివరి భయంకర తీర్పు ఇవన్ని భూమిపైని మూడవ భాగాన్ని నాశనం చేస్తాయి.

**ఆంకర్ బర్గ్:** ఔను ఇక్కడ ఆగి ఒక ప్రశ్న అడుగుదాం. మిమ్మల్ని ఆశ్చర్యపర్చబోతున్నాను. "ఎందుకు దేవుడీ కాలంలో ఇంత కఠినంగా ఉన్నాడని కొందరు అడుగుతున్నారు?"

**హిండ్సన్:** ఎందుకంటే, పశ్చాత్తాపపడి తనను విశ్వసించేందుకు దేవుడు ప్రజలకు అనేక శతాబ్దాల సమయమిచ్చాడు. అనేక శతాబ్దాల తిరుగు బాటు తర్వాతనే ఈ తీర్పు కలుగుతున్నది. మానవ హృదయం కఠినంగా అతికఠినంగా మారింది. నా రక్షణ హస్తాన్ని ప్రజలపై నుండి తొలిగిస్తున్నాను "మానవ హృదయం లోని కఠిన్యం, దుర్మార్గాలు వారిని, నాశానంలోకి, శ్రమలలోకి నడుస్తున్నాయి. వారిని కాపాడనని దేవుడన్నాడు". ఇది అద్భుతం, జాన్. దేవుణ్ణి మనం ఆహ్వానించము. జీవితాల్లో సమస్య వచ్చేదాకా దేవుడు

తమ విషయంలో జోక్యం కలిగించుకో కూడదంటాం. తర్వాత ప్రజలు స్తుతి గీతాలు పాడుతూ దేవుడు వెంటనే కాపాడాలని ప్రార్ధిస్తుంటారు. ఎందుకు మిమ్మల్ని కాపాడాలి? మీరు నన్ను వెతకనే లేదు. నిజమైన విశ్వాసులు ఎన్నడో పరలోకానికి కొనిపోబడ్డారు. కనుక మీకిక ఈ లోకంలో శ్రమలేనని దేవుడు చెబుతాడు.

**ఆంకర్ బర్గ్:** ఔను. రోన్, మొదటి బూర తీర్పుతో ప్రారంబిద్దాం. వివరించండి.

**రోడేస్:** కొద్దిగా ఆలోచించి చూస్తే మొదటి నాలుగు బూర తీర్పులు లోకానికి వ్యతిరేకంగా వెళ్తున్నాయని గమనించగలం; చివరి మూడు మానవాళిపై గురిపెట్టాయి. కనుక, మొదటి బూర తీర్పులో రక్తంతో కలిసిన వడగండ్లు. అగ్ని భూమిపైన పడవేయబడుతున్నాయి. దీని వలన దుష్ఫలితం భయంకరమైనది. చెట్లలో మూడవ భాగంతో పంటలు పచ్చగడ్డి మొత్తం కాలిపోయింది. మానవులున్న స్థలం మొత్తం నాశనమై పోయింది. ఆ తర్వాత వరుసగా వచ్చిన మూడు బూరల తీర్పులు పర్యావరణానికి ఘోరమైన నష్టాన్ని కలిగించి ద్వంసం చేసాయి.

**ఆంకర్ బర్గ్:** ఔను మరి రెండవ బూర?

**హిట్చ్ కాక్:** నిజమే. రోన్ చెప్పినట్లుగా ఇది ఆసక్తికరమే. ముద్రలు మొదటి నాలుగు ముద్రలలో నలుగురు రౌతులు తర్వాత మూడు ముద్రలు. ఇక్కడ కూడా అదేలాగుంది. ఆ నాలుగు బూరల తర్వాత మూడింటిని కష్టాల బూరలన్నారు. ఇవి, అదెలా విభజింపబడినాయి. వీటిల్లో ఒక్కొక్క దానిలో రెండవ బూరలో వలెనే, అగ్ని పైనుండి రాలిపడింది. సముద్రాల్లో మూడవ భాగం చెడిపోయాయి. రెండవ దూత బూర ఊదగా మండుతున్న పెద్ద కొండవంటిది. సముద్రంలో పడిందని వాక్యం చెబుతున్నది. సముద్రంలో మూడవ భాగం రక్తమైంది. సముద్ర జీవిల్లో మూడవ భాగం చనిపోయాయి. ఓడలలో మూడవ భాగం నాశన మయ్యాయి. కనుక సముద్రం మృత జీవులతో కుళ్లిపోయి రక్తసిక్తమై కంపుకొడుతుంది. ఈ బూరల తీర్పులన్నిటిలో ప్రతీ సారి మూడవ భాగం నాశనమవడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఎందుకు మూడవ భాగామన్నారో

నాకు తెలియదు దీన్ని గురించి రకరకాల అభిప్రాయాలున్నాయి. ఐతే ఇదంతా దేవుని మూలంగానే జరుగుతున్నదని తెలుస్తున్నది. ఇది ఏదో యాదాలాపంకాదు. మొత్తం భూమికాక కొంచమే నాశానమౌతున్నది. ఇగుప్తులో తెగుళ్ళు కొన్ని ప్రాంతాల్ని మాత్రమే తాకినట్లు. కనుక, దేవుడే దీన్ని జరిగిస్తున్నాడని మనం తెలుసు కోవాలి.

**ఆంకర్ బర్గ్:** మూడవ బూర?

**హిండ్సన్:** మూడవ బూర నీటి బుగ్గలను చెడిపింది. కనుక, రెండవ బూరతో సముద్రాలు అపరిశుభ్రమవగా మూడవ బూరతో నీటి బుగ్గలు చెడిపోయాయి. తర్వాత నాలుగవ బూరతో గాలి చెడిపోయినట్లు ఉన్నది. రాత్రిలో మూడవ భాగంలో సూర్య చంద్ర నక్షత్రాలు కనపడలేదు. అవి ఉన్నవి గాని, కనపడటం లేదు. ఆ కాలంలో, ఇలాంటి యుద్దాల్ని గురించి వారికి తెలియదు. ఇది అణుయుద్ధం వలన భూమిలో మూడవ భాగం నాశనమై పోతున్నది. లోకంలోని వృక్షాలు, గాలి, నీరు, చెడిపోతున్నాయి. ఇది తాకిన స్థలం నివాసానికి పనికి రాకుండా పోతున్నది.

**ఆంకర్ బర్గ్:** ఔను రోన్, తర్వాత ఆసక్తికరమైన ఐదవ బూర తీర్పులో ఏం జరుగుతున్నదో చెప్పండి.

**రోడేస్:** అన్నిటిలో ఇదే భయంకరమైన తీర్పులా ఉన్నది. ఈ తీర్పులో మిడతలు అనగా భయంకరమైన అపవిత్రాత్మలు అగాధములోనుండి విడుదల చేయబడుతున్నాయి. అతి భయంకరమైన అపవిత్రాత్మలు మాత్రమే అగాధంలో బంధించబడతాయని మీరు గ్రహించాలి. ఇప్పుడు విడుదలయ్యాయి. అసంఖ్యాకంగా ఉన్నదున అది మిడతల తుఫానులాగున్నది. అపవిత్రాత్మలు మేఘంలా పైకి ఎగిరివస్తున్నాయి. మనుష్యుల్ని చంపకూడదు గాని ఇదు నెలలు భాదించేందుకు వాటికి అధికారమివ్వబడింది. మనుష్యులు చనిపోవాలనుకున్నా చావలేరు. బాధలో జీవించాలి. మనిషి జీవించే స్థలాలన్నీ నాశన మయ్యాయని గ్రహించాం. జీవితానికి అవసరమైనవి నాశానమవడమే కాక వారికి అధికమైన బాధలు. ఐతే, దేవుడు ఎంపిక

చేసుకున్న వారికి దీన్లోంచి మినహాయింపు దొరికింది. ఐతే అనేక సంవత్సరాలుగా ప్రభువును వ్యతిరేకిస్తూ జీవిస్తున్నవారు, ఇప్పుడు అనేక శ్రమలకు గురవుతున్నారు.

**ఆంకర్ బర్గ్:** నిజమే. దురాత్మలు అధిక సంఖ్యలో వెలుపలికి వచ్చాయి దీన్ని వివరించండి.

**హిట్చ్ కాక్:** నిజమే. ఇది భయంకరమైన తీర్పు. చూడండి, ప్రపంచం ఈ కాలంలో అనేక సమస్యలలో పడబోతున్నది. దైవోగ్రత పైనుండి దిగివచ్చింది. మనుషుల ఉగ్రత భూమిపై పడుతున్నది. భూమి క్రింద నుండి సాతాను ఉగ్రత పైకి వస్తున్నది. కనుక, ఎన్నడు లేనంత కఠినమైన తీర్పు భూమిపైకి ఇప్పుడు రానున్నది.

**ఆంకర్ బర్గ్:** సరే, ఆరవ బూర తీర్పునుగురించి చెప్పండి. వివరించండి.

**హిండ్సన్:** ఈ ఆరవ బూర తీర్పులో ఇరువది కోట్ల సైనికులు బయలుదేరారు. వీరందరూ గుఱ్ఱపు రౌతులు. ఆ కాలంలో ప్రజలకు తెలిసిన పెద్ద సంఖ్య ఇదే. యూఫ్రటీసు నది వద్ద నుండి బయలుదేరి, మధ్య ప్రాచ్యం వైపుగా సైన్యం సాగిపోతున్నది. తర్వాత ఇశ్రాయేలు, యెరూషలేము వైపు సాగుతుంది. మీరు ఏకోణంనుండి పరిశీలించినా సరే, ప్రకటన గ్రంథంలోని సంగతులన్ని మధ్య ప్రాచ్యంలోనే జరుగుతున్నాయని నేననుకుంటున్నాను. ఈ యుద్ధాలన్నీ ఈ ప్రాంతంలోనే జరుగుతున్నాయి. సైనికులు ఎవరనే వాదనలు వచ్చాయి. కొన్నిసార్లు మనకు నచ్చని శత్రువే, అక్కడ వివరించబడిన సైనికులంటాం. ఐతే ఈ సైన్యానికి సాతాను, బలమున్నదని గుర్తించుకోవాలి. అనగా ప్రజలు యుద్ధంలో కవాతు చేస్తున్నారు. సన్యం పోరాడుతున్నది. ఈ మిడతలు ఆధునిక ఆయుధాలలా, యుద్ధ ట్యాంకులలా వివరించబడుతున్నవి. యోహాను వివరించారానిదాన్ని వివరించడానికి ప్రయత్నించాడు. ఆ మిడతలు మనుషుల ముఖాల్ని, స్త్రీ తల వెంట్రుకలను కలిగి ఉన్నాయని రాశాడు. ఇలాంటి దృశ్యాన్ని యోహాను మునుపెన్నడూ చూసి ఉండడు.

దీన్నేలా వివరించాలో అతడికి తెలిసి ఉండదు. వీలైనంతగా వివరించాడు. మనుష్యుల్ని ఆయుద్ధాల్ని వాడుకుంటూ ఆ కాలంలో ప్రపంచం మీదికి దాడికి దిగివచ్చాయి.

**రోడేస్:** దీన్లో అనేకులు చనిపోవడమే విచారకరం. లోకంలో మూడవ భాగం దీన్లో మరణించారు. దీన్ని మునుపు మరణించిన వారితో కలిపితే, అనగా నాలుగవ భాగంతో కలిపితే సగం మంది మరణించారు.

**ఆంకర్ బర్గ్:** ఔను. లోకంలో సగం మంది చనిపోయారు. మార్క్, వేదాంత పరంగా ఇక్కడొక ముఖ్యమైన ప్రశ్న వస్తున్నది. అనగా, ఈ బూరల తీర్పులన్ని ముగిసేసరికి. శ్రమలకాలంలో సగ భాగం ముగిసిపోతుందంటారా? ఇలాంటిది ఏవైపు జరుగుతుంది? శ్రమల కాలంలో మొదటి భాగం మూడున్నర సంవత్సరాలైతే రెండవ భాగం మూడున్నర సంవత్సరాలు, మొత్తం ఏడు సంవత్సరాలు. ఈ బూరల తీర్పులెప్పుడు జరుగుతాయి?

**హిట్చ్ కాక్:** ఇది నిజంగా చాలా ముఖ్యమైన ప్రశ్న అనుకుంటున్నాను. ఎందుకంటే ప్రకటన గ్రంధంలో కాల క్రమానుసారంగా జరిగిన సంగాతుల్లో ఈ సంగతిని ఎక్కువ మంది ప్రజలు అంగీకరించడం లేదు. కనుక దీన్ని ఆహేతుకంగా వాదించకూడదు. దీన్నంగీకరించని పండితులు ఉన్నారు. నా ప్రియ మిత్రులు, కొందరు బైబిలు ప్రవచన పండితులు కూడా నా అభిప్రాయాన్ని అంగీకరించడం లేదు. కనుక, ఎంత వరకు దీన్ని నమ్మాలనే విషయంలో మనం జాగ్రత్త వహించాలి. ముద్రల తీర్పులను శ్రమల కాలపు మొదటి భాగంలో ఉంచాను. ఇవే ప్రసవపు నొప్పుల ప్రారంభ దశలా కనిపిస్తున్నాయి. తర్వాత నేను బూరల తీర్పులను శ్రమల కాలపు రెండవ భాగంలో ఉంచుతున్నాను. పాత్రల తీర్పులను అంతంలో ఉంచాను. ఈ తీర్పులు త్వరగా జరుగుతున్నాయి. ఈ తీర్పులు ముద్రల తీర్పులు శ్రమల కాలపు ప్రధమార్ధములో జరుగుతున్నాయని నేనన్నాను, వాటివలన ప్రభావం కొనసాగుతుంటుంది. ఇవి జరిగిన వెంటనే అంతా ముగిసిపోతుందని అనుకోకూడదు.

కొనసాగుతాయి. బూరల తీర్పుల్ని ద్వితియార్ధంలో ఉంచుతున్నాను. దీనికొక కారణమున్నది. ఇది తీవ్రమైన

శ్రమలు. మహా శ్రమల కాలమని పలుమార్లు చెప్పబడిన ఈ శ్రమల కాలంలో రెండవ భాగం వంటిది లోకంలో మునుపెన్నడూ సంభవించలేదని యేసు క్రీస్తు చెప్పాడు. శ్రమలకాలపు ప్రధమార్ధంలోని బూరలను, ముద్రల తీర్పులతోటి కలిపితే, శ్రమల కాలపు ప్రధమార్ధంలో సగం మంది చనిపోతారు.

**ఆంకర్ బర్గ్:** మొత్తం ప్రపంచ ప్రజల్లో సగం మంది.

**హిట్చ్ కాక్:** మొత్తం ప్రపంచ ప్రజల్లో సగం మంది. పరిస్థితి శ్రమల కాలపు ద్వితియార్ధం కంటే ద్వితీయార్ధం కంటే ఘోరంగా మారిపోతుంది.

**ఆంకర్ బర్గ్:** ఔను.

**హిట్చ్ కాక్:** దీన్లోని ఇతర కాలక్రమానుసార వివరాల్ని బట్టి కూడా నేను దీనిని ద్వితియారధంలోనే ఉంచుతున్నాను. ఐతే ప్రకటన గ్రంధపు వివరణలో ఇది సరిగా అమరింది. ముద్రల తీర్పులను పరిశీలిస్తే, మత్తయి 24 వ అధ్యాయంలో ఇవే ప్రారంభమని యేసు చెప్పిన మాటలనివి పోలి ఉన్నవి. తర్వాత బూరల తీర్పులో అత్యధిక శ్రమలను చూస్తున్నాము. దాని తర్వాత, 16 వ అధ్యాయంలో మనం చూస్తున్న బూరల తీర్పులు అన్నిటికి చివరన ఉంటాయి. నాకైతే, ఇతర లేఖనాలకు, యేసు చెప్పిన మాటలకు ఇది సరిపోతున్నట్లు అనిపిస్తున్నది.

**ఆంకర్ బర్గ్:** ఔను ఎడ్. ప్రజలు ఈ తీర్పులను గురించి చదివి. ఈ తీర్పులు మరీ తీవ్రంగా ఉన్నాయి గనుక ఎన్నడు జరుగవు అనుకుంటున్నారేమో. ఐతే ఈ సంగతుల్ని తెలిపింది స్వయంగా యేసు క్రీస్తే. కనుక ఆయన మాట సత్యమని మీరు నమ్మితే, ఈ శ్రమల్ని అనుభవించాల్సిందే. ఇవి ఘోరమైన శ్రమలు. సరేనా? ఈ శ్రమలింకా రాలేదు. సంఘం ఇంకను పైకెత్తబడలేదు. యేసుతో ఎలాంటి సంబంధము లేని ప్రజలకు సలహా చెప్పండి. వారికి యేసు గురించి తెలుసు, అయితే, ఆయన్ను గురించి పట్టించు కోరు.

**హిండ్సన్:** ఇది జరుగుతుందని యేసు చెబితే, ఆ పని తప్పకుండా జరుగుతుందని గ్రహించండి. దేవాలయం కూల్చివేయబడుతుందని యేసు తన శిష్యులకు చెప్పాడు అలాగే జరిగింది. భవిష్యత్తులో ఏం జరగబోతున్నదో ప్రజలకు చెప్పాడు. అలాగే జరిగింది. యేసు క్రీస్తు మానవ రూపాన్ని ధరించిన దేవుడు గనుక ఆరంభంలోనే మీ అంతాన్ని, నా అంతాన్ని ఇప్పుడే చూస్తున్నాడన్న మాట వేరుగా చెబితే, ఆయనకు మీ జీవితపు అంతం, మీ హృదయాలోచనలు తెలుసు.

ప్రకటన గ్రంథాన్ని చదువుతూ మీరు ఈ భాగానికి వచ్చినపుడు ఈ తీర్పుల తీవ్రతను చూసి, "ఇది నిజంగా భయంకరం." నేను వదిలివేయబడటం నాకిష్టం లేదని మీకనిపించవచ్చు. పాత్రల తీర్పులలో మొత్తం లోకం శ్రమల పాలవడం చూస్తున్నాం అనగా, ఎవ్వరూ దీన్నుండి తప్పించుకోలేరు. పారిపోయినా సరే, కనబడకుండా దాక్కోలేరు.

ఈ శ్రమలు మీకు కలగాల్సిన పనిలేదు. భయపెట్టేందుకు ఇది వ్రాయబడలేదు. సిద్ధపరచేందుకు వ్రాయబడింది. సమయమున్నప్పుడే క్రీస్తు వద్దకు రండి. చనిపోక ముందే రండి. అని చెప్పడమే ప్రకటన యొక్క ముఖ్య ఉద్దేశం.

మానవత్వపు గమ్యాన్ని మార్చేలా నిర్ణయం తీసుకోడానికి మీకు చక్కని అవకాశమున్నది. యేసు మిమ్మల్ని విమోచించేందుకు మరణించాడని నమ్మండి. ఆయన సిలువపై కేవలం ఒక హతసాక్షిలా మరణించ లేదు. ఆయన మనకు మారుగా దేవుని గొర్రెపిల్లలా మరణించాడని ప్రకటన చెబుతున్నది. నీ స్థానంలో నీ కొరకు మరణించాడు. దీన్ని నమ్మమంటున్నాడు. నీ పాపాల్ని క్షమించి నిత్య జీవాన్నిచ్చేందుకు ఆ నమ్మకం చాలు. పాపాల్ని క్షమించమని వేడుకొని నీవు తప్పక ఆయనను విశ్వసించాలి.

**ఆంకర్ బర్గ్:** ఎడ్ చెప్పిన మాటల్ని మీరు విన్నారు దేవుడు మిమ్ములనాకర్శిస్తున్నట్లైతే ఆ మాటల ప్రకారం చెయ్యండి. దేవుడు వింటాడు. నిన్ను తన వైపుకు లాగుతూ, ప్రార్ధించమంటున్నాడు. ఐతే, నిర్ణయాధికారం నీదే. గతంలో ప్రార్ధించకుంటే, ఇప్పుడు ప్రార్ధించండి.

వచ్చే వారం ప్రకటనలోని మరో అద్భుత అంశాన్ని చర్చించబోతున్నాం. దేవుడు ఇద్దరు సాక్షులను ఈ లోకంలోనికి పంపిస్తున్నాడు. వారు చేసే పనులను, ఆ పనులు ప్రపంచం స్పందించే విదానాన్ని గురించి మీరు వినబోతున్నారు. వచ్చే వారం కార్యక్రమాన్ని తప్పక చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా, **TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**